# FOGSI

Federation of Obstetric & Gynecological Societies of India

## Inauguration of

# International Conference on Recent Advances in Obstetrics & Gynaecology

**On 14th September 2013, Saturday**

At Hyderabad

**Strategic Consultancy & Integrated Communications Firm**

- **Ideation to implementation for desired output**
- **Knowledge consultancy / Media advocacy**
- **Public Affairs / Branding / Marcom - PR**

## Print media coverage

| S.No. | Name of the Publications |
|---|---|
| | **Business Dailies** |
| 1 | Business Line |
| | **English Dailies** |
| 2 | The Hindu |
| 3 | The New Indian Express –(with photo) |
| 4 | Metro India –(with photo) |
| 5 | The Hans India –(with photo) |
| 6 | Post Noon |
| | **Language Dailies** |
| 7 | Andhra Jyothi (with photo) |
| 8 | Andhra Prabha –(with photo) |
| 9 | Ee Nadu –(with Photo) |
| 10 | Sakshi –(with photo) |
| 11 | Namaste Telangana –(with photo) |
| 12 | Praja Sakthi –(with photo) |
| 13 | Visalandhra –(with photo) |

| Name of Media: | Business Line | Language: | English |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | |

# Steps to check infant mortality

*Hyderabad, Sept. 15*

The Union Tourism Minister K. Chiranjeevi suggested a three-pronged approach to check material and infant mortality. Early diagnosis, timely care and crisis management could solve this problem, he told an international conference on Recent Advances in Obstetrics and Gynaecology, here. The Minister noted with concern that there were still over 1.72 million infant and 56,000 maternal deaths in the country every year. He also said the country would need over 2.4 million doctors and two million hospital beds in the next decade. — **Our Bureau**

| Name of Media: | The Hindu | Language: | English |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 07 |

# 3-pronged approach to check maternal and infant mortality: Chiru

BATTLING THE MENACE

Special Correspondent

**HYDERABAD:** There are over 1.72 million infant and 56,000 maternal deaths registered in India every year and a three-pronged approach needs to be adopted to tackle the crisis, Union Tourism Minister K Chiranjeevi said.

"The problem can be tackled through crisis management, timely care and cure through early diagnosis," he said. Besides, there is a massive shortage of doctors and paramedical staff which is affecting the general well-being of the country, he said while inaugurating a three-day international conference on 'Recent Advances in Obstetrics and Gynaecology' here on Saturday.

Dr. C. N. Purandare, president-elect of FIGO (International Federation of Gynaecology and Obstetrics) said a 'Maternal Death Review' had been prepared in association with the FOGSI (Federation of Obstetric Gynaecological Societies of India) to help prevent the maternal and infant mortality.

"The review will be released by the end of this month," he added.

For instance, most maternal and infant deaths are attributed to poor transportation in Rajasthan.

Such issues can be plugged and 90 per cent of deaths prevented according to Purandare. The agenda of the conference was build data on recent advancements in obstetrics and gynaecology and making it available to the needy, FOGSI vice-president Dr S. Shantha Kumari said.

Meanwhile, the Centre is lobbying and extending help to FOGSI in bidding for global FIGO conference which is expected to be held in India in 2021, Dr. Shantha Kumari said.

"It will be a prestigious event.It's a long time to go but we have to start trying now," she said.

Mr. Chiranjeevi also announced that his ministry would go all out to support the bidding. "We are trying our best to promote India as a global destination for health tourism. It will go a long way in attracting global attention in the segment," he said.

| Name of Media: | The New Indian Express | Language: | English |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 05 |

# Half of Rural India Lacks Medical Care Facilities, Says Chiranjeevi

**Express News Service**

**Hyderabad**: Half of rural India is beyond the reach of medical and health care, and lack of medical professionals in the country is one of the biggest challenges now, Union tourism minister K Chiranjeevi said here on Saturday.

Speaking at the international conference on 'Recent advances in obstetrics and gynaecology' organised by the Federation of Obstetric and Gynaecological Societies of India (FOGSI), and International Federation of Gynaecology and Obstetrics (IFGO), Chiranjeevi mentioned that India is also facing a shortage of medical and paramedical professionals as of now.

"We need two more million doctors for the population. Each year about 1.7 million child deaths and 56,000 maternal deaths are being reported," he said. He said that the problems can be tackled with proper management and healthcare for the populace.



Federation of Obstetric and Gynaecological Societies of India president Hema Divakar welcoming Union minister Chiranjeevi to the inaugural of a three-day international conference on 'Recent Advances in Obstetrics & Gynaecology' in Hyderabad on Saturday. | EXPRESS PHOTO

"My ministry is also taking several steps to promote medical tourism in the country, for which the private sector will have a huge role to play," he stated.

Dr Hema Divakar, president, FOGSI, said that a maternal death review programme has been implemented on a pilot basis in two districts of Rajasthan, namely, Sikar and Jhunjunu.

Divakar said lack of blood storage units, skilled health professionals and availability of drugs were also some of the reasons for the deaths. The findings of the two organisations have been presented to the National Rural Halth Mission (NRHM) in Rajasthan. She further mentioned that a similar initiative will also be launched in Karnataka.

| Name of Media: | Metro India | Language: | English |
| --- | --- | --- | --- |
| Date : | 15.09.13 | Page: | |

# Will need over 2.4 mn docs in next decade: Chiranjeevi

## 1.72 mn infant deaths, 56,000 maternal deaths reported in India every year

**METRO NEWS**/HYDERABAD

Union Minister of Tourism K Chiranjeevi said that in the next decade India will need 2.4 million doctors besides over 2 million hospital beds. Speaking at the inauguration of "International Conference on Recent Advances in Obstetrics & Gynaecology" at the Hyderabad International Convention Centre, organised by FOGSI (Federation of Obstetric & Gynecological Societies of India) along with FIGO (International Federation of Gynaecology & Obstetrics) on Saturday, he said that half of rural India is beyond the reach of good Medicare. The Indian health sector has got massive challenges and also a huge potential, waiting to be tapped, he said. The inaugural of the international conference was attended by the president of FIGO Sabaratnam Arulkumaran; FIGO president elect, C N Purandare; president FOGSI, Hema Diwakar; vice president, FOGSI, Shantakumari; secretary general, FOGSI Nozer Sheriar; Indian Badminton player P V Sindhu besides doctors and other medical officers..

> The conference was organised to showcase women power and the girl child as the future of the country

Sharing the concerns of the Government on 1.72 million infant deaths besides 56,000 maternal deaths reported in India every year, Chiranjeevi said that initiatives like the National Rural Health Mission, besides many other special programmes, have been introduced to address these critical health care issues. He opined that infant and maternal mortality can be tackled through a three pronged strategy of crisis management, timely care and cure through early diagnosis of the problem.



Tourism minister K Chiranjeevi releasing a booklet at FOGSI-FIGO 2013 International Conference, HICC, Hyderabad. **Photo: Sirige Srikanth**

Speaking at the ceremony vice-president of FOGSI and organising secretary of the conference S Shantha Kumari, in her welcome address said that the theme of the conference is 'save the girl child'. She said that conferences are the best means of exchanging ideas and discussing issues. Talking about the discrimination against women and the girl child from the earliest states and throughout the life, she said that it has become a national concern and they aim to discuss it in the next two days. The conference has been organised to showcase women's power and the girl child as the future of the country. And to say invest and empower. Girl child must be born with dignity," she said.

On the sidelines of the conference, FOGSI president Hema Divakar said that the body has already implement the maternal death review (MDR) program on a pilot basis in two districts of Sikar and Jhunjhunu which are in Rajasthan. The review programme in these two districts has identified that women die because of the delay in seeking care; death during transfer to a health facility with better facilities and in which health workers with necessary skills are present; and inability of the health facility to provide services due to lack of blood storage, skilled health professionals and availability of drugs, he said.

FOGSI has presented the findings in Rajasthan to the National Rural Health Mission (NRHM). The findings will help the states improve the maternal healthcare services delivery as they program identifies the lapses. Maternal death review is a common practice in the developed nations where death of a pregnant lady is analysed, Hema Divakar said. We want to start a similar initiative in Karnataka so that the findings of the programme will facilitate strengthening of the maternal healthcare services delivery. It will also help the government practitioners take preventive and corrective measures to save lives, said Hema Divakar, who leads the State Expert Committee (Karnataka) to analyse maternal mortalities.

C N Purandare in his address said that FOGSI and FIGO have developed a software aimed at identifying and tracking pregnant mothers across the country through a 'unique number' assigned to pregnant mothers right from arrival of pregnancy to the stage of delivery. Developed to work as a common platform, it would help concerned departments of both state and central governments to access the mother data. The database generated would help to manage Maternal Death Review (MDR) effectively, he added.

Deputy Commissioner, Ministry of Health and Family Welfare; Himanshu Bhushan, addressing the gathering, said that India has a large number of pregnancies and deliveries. It is a huge burden on the country; during the pregnancy process 56,000 mothers die every year. 1.50 lakh mothers died in the year 1990. he said.

Gynaecologists in the country are not sufficient. That is why Government of India in association with FOGSI is working on training doctors in Obstetrician skills. Further, Government of India is scaling up its efforts for further reduction of mortality rate. Towards this direction setup of thousands of ambulances, additional wings in existing facilities for mother and child, identifying 16000 birth centres as focus area have been taken up. Himanshu Bhushan said.

| Name of Media: | The Hans India | Language: | English |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 02 |

# Call for three-pronged strategy reduce maternal & child mortality

- **Chiranjeevi stresses a three-pronged strategy to reduce MMR and IMR**
- **Shortage of doctors depriving 50% population of medical aid**

OUR BUREAU

**Hyderabad:** Expressing serious concern over the increasing maternal and infant mortality rates (MMR and IMR) in the country, Union Minister of State for Tourism K Chiranjeevi suggested three-pronged strategy to address health-related issues for women and infants.

Chiranjeevi inaugurated the International Conference on recent advances in Obstetrics and Gynaecology, organized jointly by FOGSI (Federation of Obstetrics and Gynaecological Societies of India) and FIGO (International Federation of Gynaecology and Obstetrics) here on Saturday. Speaking on the occasion, the Union Minister said under the strategy-crisis management, timely cure early diagnosis and advanced treatment need to be adopted to contain health risks among women and infants. Attributing the shortage of doctors as one of the main reasons for the 50 per cent of the country's population not getting health and medical facilities, he said that as a result 1.72 million infants were dying every year in the country. He informed that the Centre's initiative like National Rural Health Mission (NRHM) was showing positive results in reducing MMR and IMR.



*The Union Minister of State for Tourism K Chiranjeevi lighting a lamp to mark the inauguration of International Conference on recent advances in Obstetrics and Gynaecology. (From left) FOGSI president Hema Divakar, FIGO president CN Purandare and badminton player PV Sindhu are also seen*

And his ministry was also taking steps to encourage medical and health tourism so that people can have access to affordable medical facilities. Similarly, he called on private healthcare centres to come forward and join hands with government to strengthen women healthcare facilities. He further said that everyone should participate in 'save the girl child' and 'women empowerment' missions which are very close to his heart.

FIGO president CN Purandare said that software providing regular health updates of pregnant women to prevent maternal death developed by FOGSI will be launched soon with the support of Union government.

Each pregnant woman would be given a unique number through which the details of her health could be tracked till delivery of the child.

Badminton champion PV Sindu, FOGSI President Hema Divakar and other international dignitaries were among those present at the event.

| Name of Media: | Post Noon | Language: | English |
|---|---|---|---|
| Date : | 17.09.13 | Page: | 03 |

# Need for doctors runs into millions

HYDERABAD: Talking of the massive challenges India faces in the health sector, Minister of State for Tourism Chiranjeevi said that in the next decade India would need over 2.4 million doctors besides two million hospital beds. He said the government was aware of this and the National Rural Health Mission will take initiatives to meet the demand.

| Name of Media: | Andhra Jyothi | Language: | Telugu |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 02 |

# వైద్య పర్యాటకానికి ప్రాధాన్యం

## దేశంలో వైద్యుల కొరత తీవ్రం: మంత్రి చిరంజీవి

హైదరాబాద్, ఆంధ్రజ్యోతి సిటీబ్యూరో: దేశంలో వైద్యుల కొరత తీవ్రంగా ఉందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి చిరంజీవి అన్నారు. విదేశాల్లో వెయ్యి మందికి ముగ్గురు వైద్యులుంటే మన దగ్గర ఒక్కరు కూడా లేరన్నారు. రానున్న పదేళ్లలో 24 లక్షల మంది 20 లక్షల పడకలు అవసరమవుతాయని పేర్కొన్నారు. ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్-గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఫోగ్సి), ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ గైనకాలజీ-అబ్‌స్టెట్రిక్స్ (ఫిగో) ఆధ్వర్యాన ఇక్కడ ఏర్పాటు చేసిన 'రిసెంట్ అడ్వాన్స్ ఇన్ అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ' అంతర్జాతీయ సదస్సును శనివారం ఆయన ప్రారంభించారు. దేశంలో వైద్య పర్యాటకాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ప్రకటించారు. సృష్టిలో శిశు జననం అద్భుతమని, ఇందుకు దోహదపడటం ద్వారా గొప్ప అరుదైన అనుభూతిని పొందగలగడం గైనకాలజిస్టులకు మాత్రమే సాధ్యమని చెప్పారు. మహిళా, శిశు ఆరోగ్యం కోసం ఫోగ్సి చేపట్టే ప్రతి కార్యక్రమానికీ ప్రభుత్వ సహాయ, సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. హైదరాబాద్ అందాలు, అద్భుతాలు, రుచులను ఆస్వాదించాల్సిందిగా సదస్సులో పాల్గొన్న విదేశీ వైద్యులకు సూచించారు. ఫిగో అధ్యక్షుడు డాక్టర్ సి.ఎన్.పురేందరే, ఫోగ్సి అధ్యక్షురాలు డాక్టర్ హేమ దివాకర్, ఉపాధ్యక్షురాలు డాక్టర్ శాంతకుమారి తదితరులు కూడా సదస్సులో ప్రసంగించారు. యువ షట్లర్ పి.వి.సింధు, వైద్యులు అరుణకుమార్, నవజశర్రియా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

| Name of Media: | Andhra Jyothi | Language: | Telugu |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 08 |

# పర్యాటక ప్రగతికి మరింత కృషి: చిరంజీవి



జ్యోతి వెలిగిస్తున్న చిరంజీవి

పర్యాటక రంగ ప్రగతికి మరింత కృషి చేయాల్సి ఉందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి చిరంజీవి అన్నారు. 'దక్షిణ భారతదేశంలో పర్యాటక రంగ అభివృద్ధి'పై ప్రపంచ పర్యాటక మండలి శనివారం ఇక్కడ నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దక్షిణ భారతంలో పర్యాటకాభివృద్ధికి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తూ ఉపాధి కల్పిస్తున్నామని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వట్టి వసంతకుమార్ చెప్పారు. సదరన్ కౌన్సిల్ మరింత శ్రద్ధగా పనిచేసి దక్షిణాది రాష్ట్రాల మధ్య సమన్వయం పెంపొందించాలని కర్ణాటక టూరిజం మంత్రి ఆర్.వి.దేశ్‌పాండే అన్నారు. కాగా, నగరంలోని పర్యాటక భవన్‌లో కర్ణాటక విభాగం కార్యాలయాన్ని ప్రారంభించారు. తమ రాష్ట్రంలోని ప్రసిద్ధ, చారిత్రక ప్రాంతాల పూర్తి సమాచారం ఇక్కడే అందిస్తామని పర్యాటక శాఖ ఎండీ అరుణ్ రెడ్డి తెలిపారు.

| Name of Media: | Andhra Jyothi | Language: | Telugu |
| --- | --- | --- | --- |
| Date : | 15.09.13 | Page: | 16 |

# మాత-శిశు ఆరోగ్య సంరక్షణపై దృష్టి

**నేషనల్ హెల్త్ మిషన్ కింద పట్టణ, గ్రామీణ వైద్య సేవలు**

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కేంద్ర డిప్యూటీ కమిషనర్ డాక్టర్ హిమాంశు భూషణ్**

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ: ప్రసవ, ప్రసవానంతరం మాత-శిశు మరణాల నివారణ, ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించామని, ఇందుకోసం రాష్ట్రంలో ప్రత్యేక ఆస్పత్రులు, బర్త్ సెంటర్లను గుర్తించి అక్కడ సరైన సదుపాయాలు, పరికరాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కేంద్ర డిప్యూటీ కమిషనర్ డాక్టర్ హిమాంశు భూషణ్ పేర్కొన్నారు. 'రిసెంట్ అడ్వాన్స్ ఇన్ అబ్‌స్టిట్రిక్ అండ్ గైనకాలజిస్టు' ఇంటర్నేషనల్ సదస్సులో పాల్గొన్నారు. శనివారం హెచ్‌ఐసీసీలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 600 నుంచి 700 ఆస్పత్రులు, 16 వేల బర్త్ సెంటర్లను గుర్తించామన్నారు. రాష్ట్రంలో గ్రామీణ వైద్య సేవలు సంతృప్తికరంగా లేవని, కొన్ని చోట్ల సరైన సదుపాయాలు లేవన్నారు. గ్రామాల్లో వైద్యులు పనిచేయడానికి ఆసక్తి చూపడం లేదని, వారి అభిప్రాయాలు మార్చుకోవాల్సిన అవసరముందన్నారు. గైనకాలజిస్టులు ఆశించిన స్థాయిలో లేకపోవడం వల్ల ఎంబీబీఎస్ వైద్యులకు గైనకాలజీ శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. 1990లో 1.56 లక్షల మంది ప్రసవ సమయంలో చనిపోయే వారని. ఇప్పుడు అది 56 వేలకు తగ్గందన్నారు. దీనిని పూర్తిగా నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ గ్రామీణ ఆరోగ్య సంస్థ, పట్టణ ఆరోగ్య వైద్య సేవలను నేషనల్ హెల్త్ మిషన్ కింద చేపట్టి అందరికీ ఒకే గొడుగు కింద వైద్యం అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. సాంకేతిక సిబ్బంది సేవలు కూడా పెంచాల్సిన అవసరముందన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ శాంతకుమారి, డాక్టర్ పురందరే, డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి మనీషా మల్హోత్ర తదితరులు పాల్గొన్నారు.

| Name of Media: | Andhra Prabha | Language: | Telugu |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 03 |

# బాలికల సంఖ్య ఆందోళనకరం

**వివక్షను రూపుమాపాలి, సంరక్షణకు చర్యలు చేపట్టాలి**
**కేంద్ర పర్యాటకశాఖ మంత్రి చిరంజీవి**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ ప్రతినిధి:** భారతదేశంలో తగ్గుతున్న బాలికల సంఖ్య ఇప్పుడు ప్రమాద ఘంటికలను మోగిస్తోందని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి డాక్టర్ చిరంజీవి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రసూతి, గైనకాలజీ పురోగమనాలపై ఫోగ్సి- ఫిగో సంయుక్తాధ్వర్యంలో హెచ్‌సిసిలో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును శనివారం ఇక్కడే చిరంజీవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికా సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టవలిసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మహిళలు, బాలికల పట్ల వివక్ష తగ్గించడానికి మరిన్ని సామాజిక అవగాహన కార్యక్రమాలు రూపొందించి అమలుపరచాలని సూచించారు. పిఎన్‌డిటి చట్టాన్ని అమలుచేస్తే బాలికలను రక్షించవచ్చని అభిప్రాయపడ్డారు. కనీస వసతులు మెరుగుపరచడం, గర్భిణులకు పౌష్టికాహారం అందించడం ద్వారా ప్రయోజనాలు ఉండే అవకాశముందని చెప్పారు. ప్రజలను విద్యావంతులను చేసే నిరంతర ప్రక్రియ ద్వారా బాలికా సంరక్షణ కొరకు, స్త్రీ పురుష నిష్పత్తి నిర్వహణకు పాటుపడాల్సిన అవసరముందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన సదస్సులో పాలుపంచుకోవడం గర్వంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఫోగ్సి 2013 ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శాంతకుమారి మాట్లాడుతూ వివక్షను అరికట్టేందుకు అవసరమైన పరిష్కారాలు ఈ సదస్సు ద్వారా లభించగలవని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్య పరమైన అనేక అంశాలపై ఆచరణాత్మక ఇబ్బందులకు తమవైన పరిష్కారాలను చూపడానికి ఈ సదస్సు వైద్యులకు ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే వైద్య, ఆరోగ్య సదుపాయాల్లో అన్ని రకాలుగా భారత్ ముందుండే రోజు వస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సదస్సులో సురక్షితమైన మాతృత్వం,




యురోగైనకాలజీ, రక్తస్రావ పరిష్కారం- గర్భసంచి నష్ట నివారణ, అండోత్సర్గము ప్రేరణ, కాన్సర్ వంటి అంశాలపై నిపుణులు చర్చించారు. ఈ కార్యక్రమములో మౌళిక వసతులు, పెట్టుబడులు, నౌక, విమానాశ్రయాలు, సహజవాయుశాఖ మాత్యులు గంటా శ్రీనివాసరావు, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కాన్సులేట్ జనరల్ మైఖేల్ ముల్లిన్స్ తోపాటు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 15 వందల మంది వైద్యులు పాల్గొన్నారు.

| Name of Media: | Ee Nadu | Language: | Telugu |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 1 |

# వనితా... జాగ్రత్త!

**● వెంటాడుతున్న అనారోగ్య సమస్యలు ● స్థూలకాయం, రక్తహీనత ఎక్కువే**
**● ఇంటాబయట పనులతో సతమతం ● సమతుల్యత మేలంటున్న వైద్య నిపుణులు**




ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, మాదాపూర్

మారుతున్న సమాజ పోకడలకు అనుగుణంగా స్త్రీలు అనేక రంగాల్లో పురుషులకు దీటుగా దూసుకుపోతున్నారు. హైదరాబాద్ కేంద్రంగా ఒక్క ఐటీ పరిశ్రమల్లోనే 2.5 లక్షల మంది మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు. ఇతర రంగాల్లోనూ వీరి సంఖ్య గణనీయంగానే ఉంది. ఐదంకెల జీతాలు అందుకుంటూ... ఆర్థిక స్వావలంబన దిశగా స్త్రీ అడుగులు వేస్తోంది. అయితే ఇదంతా నాణేనికి ఒక వైపు మాత్రమే. మరోవైపు ఇంటాబయటా అనేక సవాళ్లు, సమస్యలతో సతమతమవుతూ చివరికి అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నారు. నగరంలో ప్రస్తుతం జరుగుతున్న జాతీయ గైనకాలజిస్టుల సదస్సులో పాల్గొన్న పలువురు వైద్య నిపుణులూ ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. జీవన విధానంలో సమతుల్యత, సరైన ప్రణాళికలు లేకపోవడం వల్ల ఆరోగ్యపరంగా అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా కార్పొరేట్ రంగాల్లో పనిచేస్తున్న మహిళలు తీవ్ర మానసిక ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు.

## *తినటానికీ తీరిక లేక...*

ఉదయం నుంచి రాత్రి వరకు ఇంట్లో భర్తకు, పిల్లలకు సేవలు చేస్తూ స్త్రీ తన ఆరోగ్యాన్ని గురించి అంతగా పట్టించుకోవడం లేదు. ఇక ఉద్యోగం చేసే వారి విషయానికి వస్తే ఇటు ఇంట్లో అటు కార్యాలయంలో ద్విపాత్రలను పోషించాల్సిన పరిస్థితి. రెంటినీ సమతుల్యం చేసుకునే క్రమంలో ఉద్యోగినులకు తీరిక కరవవుతోంది. సమయానికి ఆహారం తినటానికీ అవకాశం దొరకటం లేదు. ఇది చివరికి రక్తహీనతకు దారి తీస్తోంది. అధికారిక గణాంకాల ప్రకారం 60 శాతం మంది మహిళలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారని నిపుణులు చెబుతున్నారు. సకాలంలో **...మిగతా 4లో**

**● మహిళల్లో రక్తహీనత: 60 శాతం మందిలో ● స్థూలకాయం: 24 శాతం (ఉద్యోగినుల్లో 50-60 శాతం) ● విటమిన్ డి లోపం: 84 శాతం మందిలో**

| Name of Media: | Ee Nadu | Language: | Telugu |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 08 |

# వనితా... జాగ్రత్త!

(మొదటి పేజీ తరువాయి) శరీరానికి తగినన్ని పోషకాలు అందించాలి. భోజనంలో పండ్లు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు తగిన మోతాదుల్లో ఉండే విధంగా చూసుకోవాలి. ప్రతి రోజూ 400 గ్రాముల పండ్లు, కూరగాయలు తప్పనిసరి.

### స్థూల కాయం...

మహిళల్లో స్థూలకాయ సమస్య పెరుగుతోంది. ఉద్యోగపరమైన ఒత్తిళ్లు, శారీరక శ్రమ లేకపోవడం, సంప్రదాయ ఆహారపు అలవాట్లకు దూరం కావడం ఇందుకు ప్రధాన కారణాలుగా వైద్యులు విశ్లేషిస్తున్నారు. ఓ సర్వే ప్రకారం 24 శాతం మంది మహిళలు అధిక బరువు సమస్యను ఎదుర్కొంటున్నారు. నగర మహిళల్లో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటోంది. దీనికి తోడు దాదాపు 84 శాతం మందిలో డి విటమిన్ లోపం కూడా కన్పిస్తోంది. స్థూలకాయ సమస్య ఎదుర్కొంటున్న వారిలో 50 నుంచి 60 శాతం మంది ఉద్యోగినులు ఉన్నారని వైద్యులు పేర్కొంటున్నారు.

### నిపుణుల మాట...

నగరంలో జరుగుతున్న గైనకాలజిస్టుల సదస్సుకు హాజరైన పలువురి వైద్యులతో 'ఈనాడు' మాట్లాడినపుడు ప్రస్తుతం మహిళలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు... తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఒక్కొక్కరు ఒక్కో సమస్యపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఆ వివరాలు వారి మాటల్లోనే...

### సంతానలోప సమస్యలు

– డా.హేమా దివాకర్, అధ్యక్షురాలు, ఫోగ్సి



కార్పొరేట్ కంపెనీల్లో పనిచేసే మహిళల్లో చాలామంది సంతానలోప సమస్యలతో బాధపడుతున్నారు. వారి జీవన విధానమే ఇందుకు ప్రధాన కారణం. చాలా మంది సరైన సమయంలో గర్భం వద్దనుకోవడం, తరువాత కృత్రిమ గర్భం కోసం ప్రయత్నం చేస్తుంటారు. పెళ్లి అయిన మూడు నెలల లోపు గర్భం రాకపోతే తమలో ఏదో లోపం ఉందని కొందరు మానసికంగా కుంగిపోతున్నారు. కార్పొరేట్ ఉద్యోగినులు తమ జీవన విధానాన్ని మార్చుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ప్రతి రోజు 45 నిమిషాల వ్యాయామం అనేది జీవితంలో భాగం కావాలి.

### ఆలస్యంగా వివాహాలూ కారణమే: డాక్టర్ కృష్ణకుమారి



ఉద్యోగం చేసే మహిళల్లో చాలా మంది ఆలస్యంగా పెళ్లి చేసుకుంటున్నారు. ఉద్యోరీత్యా వెంటనే పిల్లలను వద్దనుకోవడం వల్ల ప్రెగ్నెన్సీని వాయిదా వేస్తుంటారు. ఇది కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. సరైన సమయంలో గర్భం దాల్చినప్పుడు దాన్ని కాపాడుకోవడం మంచిది. అయితే కార్పొరేట్ ఉద్యోగం చేసే మహిళలల్లో సంతాన లోపానికి కేవలం మహిళలనే నిందించడం సరికాదు. మగవారిలో సైతం లోపం ఉండటం వల్ల సమస్య ఉత్పన్నమవుతోంది. ఉద్యోగినుల్లో మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల మధుమేహం, స్థులకాయం బారిన పడుతున్నారు. తరుచూ ఆరోగ్యపరీక్షలు చేయించుకోవడం, పౌష్టికాహారం తీసుకోవటం, అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించడం చేయాలి.

### సమయ నిర్వహణ లేక: డాక్టర్ అశీభా



ఇల్లు, పిల్లలు మరోవైపు ఉద్యోగం ఇలా అన్నింటిని చూసుకునే విషయంలో సమయ నిర్వహణ సరిగా లేకపోవడం అనారోగ్య సమస్యలకు ఒక కారణం. కేవలం ఉద్యోగాలు చేసే మహిళలే కాదు మాలాంటి వైద్యులకూ పని ఒత్తిడి ఉంటోంది. ఒత్తిడిని అధిగమించేందుకు చాలా మార్గాలు ఉన్నాయి. లేదంటే అదే అనేక సమస్యలకు హేతువు అవుతుంది. ప్రతి రోజు కొంత సమయం యోగా, ధ్యానం చేయడం అలవర్చుకోవాలి. మనం చేసే పనులకు సంబంధించి టైమ్ మేనేజ్‌మెంట్‌ను అనుసరించాలి.

### ఒత్తిడే ప్రధాన కారణం: డాక్టర్ సీమాషరణ్



మానసిక ఒత్తిడి వల్ల ఉద్యోగినుల్లో కొత్త కొత్త శారీరక సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా మధుమేహం, సంతానలోప సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. 30 ఏళ్ల వరకు గర్భం వద్దనుకోవడం, తరువాత కచ్చితంగా గర్భం కోసం మందులతోపాటు ఇతర ప్రమాదకర మార్గాలను అనుసరించడం వల్ల ఆరోగ్యంపై చెడు ప్రభావం తప్పడం లేదు. ఫలానా సమయంలోనే గర్భం రావాలని కోరుకోవడం సరికాదు.

### మద్యం ప్రమాదం : డాక్టర్ కర్తర్‌సింగ్



ఇప్పుడున్న కార్పొరేట్ సంస్కృతిలో మద్యం తాగడం ఫ్యాషన్‌గా మారిపోయింది. ఆడామగ తేడా లేకుండా చాలా మంది దీనికి బానిసలవుతున్నారు. పనిచేసే చోట పోటీతత్వం పెరిగిపోయి ఒత్తిడి వల్ల రాత్రిళ్లు నిద్రపట్టక చాలా మంది మద్యం తాగుతున్నారు. ఇలా అలవాటు పడిన మహిళలకు చాలా సమస్యలు వస్తాయి. గర్భంతో ఉన్నప్పుడు మద్యం తాగితే అది పుట్టే శిశువుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా, సామాజికంగా మంచిగా ఉండటమే సంపూర్ణ ఆరోగ్యం అని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. కానీ ప్రస్తుతం చాలా మంది ఉద్యోగం చేసే స్త్రీలు మానసికంగా, సామాజికంగా తీవ్ర అనారోగ్యంతో ఉన్నారు. ఉమ్మడి కుటుంబాలు పోయాయి. ఇంట్లో సమస్యలు వచ్చినప్పుడు సరిదిద్ది సలహాలు ఇచ్చే వారు కరవయ్యారు. దీంతో చాల మంది చెడు అలవాట్ల బారిన పడి ఆరోగ్య విషయంలో తప్పటగడులు వేస్తున్నారు.

### ఆహారపు అలవాట్లుతో: డాక్టర్ సవిత



ఆహారపు అలవాట్ల మార్పుతోనే శారీరకంగా అనేక సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా పనిచేసే మహిళలు సమయానికి భోజనం చేయడం మానేస్తున్నారు. కొందరు ఎక్కువగా జంక్‌ఫుడ్‌ను తీసుకుంటున్నారు. మనం రోజూ తీసుకునే ఆహారం ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతుంది. మానసిక ఒత్తిడితో శరీరంలో హార్మోన్లు సక్రమంగా విడుదల కాకపోవడం ఇతర వ్యాధులకు కారణమవుతోంది. కంప్యూటర్ల ముందు కూర్చొని పనిచేసే వారు గంటకు ఒక్కసారైనా ఐదు నిమిషాలు నడవటం మంచిది.

| Name of Media: | Ee Nadu | Language: | Telugu |
| --- | --- | --- | --- |
| Date : | 15.09.13 | Page: | 12 |

# మాతా, శిశు మరణాలు తగ్గించాలి

## ఫోగ్సి సదస్సులో చిరంజీవి

ఈనాడు, హైదరాబాద్: మాతా, శిశు మరణాలను నివారించేందుకు అన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి చిరంజీవి అన్నారు. ఏటా 1.7 మిలియన్ల చిన్నారులు పురిట్లోనే కన్ను మూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో వైద్య నిపుణులు, పారా మెడికల్ సిబ్బంది కొరత వేధిస్తోందని చెప్పారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్-గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా(ఫోగ్సి) సదస్సులో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమానికి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రతి వేయి మందికి ముగ్గురు వైద్యులు ఉంటే... మన దేశంలో ప్రతి వేయి మందికి ఒకరి కంటే తక్కువే ఉన్నారన్నారు. రానున్న దశాబ్దంలో 2.4 మిలియన్ల మంది వైద్య నిపుణులు అవసరం ఉందని చెప్పారు. కేంద్ర పర్యాటక శాఖ తరఫున దేశంలో మెడికల్ టూరిజం అభివృద్ధికి తగిన సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ గైనకాలజీ-అబ్‌స్టెట్రిక్స్(ఫిగో) భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ సదస్సులో ఫిగో అధ్యక్షులు ప్రొ.ఎస్.అరుల్‌కుమరన్, ఫోగ్సి అధ్యక్షులు(కాన్ఫరెన్స్) డాక్టర్ హేమ దివాకర్, సమావేశం ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ సి.ఎన్.పురంధరే, ఫోగ్సి ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.శాంతాకుమారి తదితరులు మాట్లాడారు. ఫిగోలో 125 దేశాల్లో 27 వేలమంది గైనకాలజిస్టులకు సభ్యత్వం ఉందన్నారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సింధు కూడా పాల్గొన్నారు.

**ఎన్ఆర్‌హెచ్ఎం సేవల విస్తరణ:** గ్రామీణ రూరల్ హెల్త్ మిషన్(ఎన్ఆర్‌హెచ్ఎం) సేవలను మరింత విస్తరించే ప్రణాళికలు ఉన్నాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ హిమాంశు భూషణ్ అన్నారు. లక్షమందికి ఒక జాతీయ అంబులెన్స్ సేవలు ఉంటే... రానున్న రోజుల్లో 50 వేల మందికి ఒక అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో 724 డెలివరీ పాయింట్లు గుర్తించి అక్కడ అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు వెల్లడించారు. శిశు మరణాలు ఎక్కువగా ఉన్న ఆరు జిల్లాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ 30 శాతం అదనంగా నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు.

| Name of Media: | Namaste Telangana | Language: | Telugu |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 03 |




కార్యక్రమంలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి చిరంజీవి

# మాతాశిశు మరణాలను అరికట్టాలి

## కేంద్ర మంత్రి చిరంజీవి

హైదరాబాద్, సెప్టెంబర్ 14 (టీ మీడియా): దేశంలో ప్రతిసంవత్సరం లక్షా 72వేల మంది అప్పుడే పుట్టిన పిల్లలు, 56వేల మంది తల్లులు మృతిచెందుతున్నారని, వీటి నివారణకు మహిళా గైనకాలజిస్టుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి చిరంజీవి అన్నారు. శనివారం మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో ఫెడరేషన్ ఆఫ్ ఆబ్‌స్టెట్రిక్, గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఫోగ్సి), ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ గైనకాలజీ ఆబ్‌స్టెట్రిక్ (ఫిగో)ల సంయుక్త ఆధ్వర్యంలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఆబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ' పేరిట అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి హాజరయ్యారు. 'సేవ్ ద గర్ల్‌చైల్డ్' అనే అంశంపై సమావేశం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. మనదేశంలో వెయ్యి మంది మహిళలకు ఒక్కమహిళా డాక్టరే ఉన్నారని, అందువల్ల సరైన వైద్యం అందక శిశువులకు జన్మనిచ్చే సమయంలో చాలా మంది తల్లులు చనిపోతున్నారని వివరించారు. అత్యవసర వైద్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన వైద్య సౌకర్యాలను అందించడం వల్ల బాలింతల మరణాలను నిరోధించవచ్చని తెలిపారు. ఫోగ్సీ 2013 వైస్ ప్రెసిడెంట్, నిర్వాహణ కార్యదర్శి డాక్టర్ శాంతకుమారి మాట్లాడుతూ సమాజంలో మహిళలు, బాలికల పట్ల కొనసాగుతున్న వివక్షను జాతీయ సమస్యగా అభివర్ణించారు, దీనిపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధు, ఫిగో అధ్యక్షుడు సీఎన్ పురంధరే, ఫోగ్సి అధ్యక్షురాలు హేమ దివాకర్, భారత ప్రభుత్వ కుటుంబ, స్త్రీ, శిశు సంక్షేమ కమిషనర్ డాక్టర్ హిమాన్షు భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

| Name of Media: | Sakshi | Language: | Telugu |
| --- | --- | --- | --- |
| Date : | 15.09.13 | Page: | 02 |

హైదరాబాద్ | ఆదివారం | సెప్టెంబర్ | 15 | 2013 సాక్షి

# మాతాశిశు మరణాల రేటును తగ్గిద్దాం..

- అంతర్జాతీయ సదస్సులో వైద్యుల పిలుపు
- దేశవిదేశాల నుంచి వెయ్యిమంది నిపుణుల హాజరు
- సదస్సును ప్రారంభించిన మంత్రి చిరంజీవి

**సాక్షి,సిటీబ్యూరో/మాదాపూర్,న్యూస్‌లైన్:** మాతాశిశు మరణాల రేటును మరింత తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించేందుకు మాదాపూర్‌లోని హెచ్ఐసీసీ వేదికైంది. ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్స్-గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా,ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ గైనకాలజీ అబ్‌స్టెట్రిక్స్ సంయుక్తంగా 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ' అంశంపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సదస్సును కేంద్ర పర్యాటకమంత్రి చిరంజీవి శనివారం ప్రారంభించారు. సదస్సుకు కేంద్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ హిమన్షు భూషణ్, ఆర్గనైజింగ్‌కార్యదర్శి డాక్టర్ శాంతకుమారి,ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ గైనకాలజీ అబ్‌స్టెట్రిక్స్ అధ్యక్షుడు డాక్టర్ సీఎన్ పురంధరే, ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్స్-గైనకాలజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు హేమదివాకర్‌ల తోపాటు దేశవిదేశాలకు చెందిన సుమారు వెయ్యిమంది వైద్యనిపుణులు పాల్గొని ఆడపిల్లల రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూలంకషంగా చర్చించారు. పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## గర్భిణులకు మెరుగైన చికిత్స



జాతీయ,అంతర్జాతీయ సదస్సులను నిర్వహించడం వల్ల మెరుగైన చికిత్స విధానాలు తెలిసే వీలుంటుంది. గర్భిణుల్లో కొత్తగా వస్తున్న వ్యాధులు, చోటు చేసుకుంటున్న మార్పులు తెలుసుకునేందుకు ఉపయోగపడుతుంది.

*(డాక్టర్ హేమదివాకర్, ఫోగ్స్ ప్రెసిడెంట్)*

## నాటు వైద్యం ప్రాణానికి చేటు..



తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే డాక్టర్ల సలహాలు తప్పనిసరి. ప్రస్తుతకాలంలో మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ నాటువైద్యం చేయించుకుంటూ అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. స్వచ్ఛందసంస్థలు గ్రామాలు, మారుమూల ప్రాంతాల్లో మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలి.

*(డాక్టర్ సుధారాణి,విశాఖపట్టణం)*

## రోబోటిక్ విధానంతో మెరుగైన వైద్యం..



రోబోటిక్ విధానం ద్వారా శస్త్రచికిత్సలను చేసే విధానాన్ని,అత్యాధునిక పద్ధతుల గురించి తెలుసుకుని వ్యాధి నివారణ చర్యలు చేపట్టొచ్చు. దేశంలో అత్యధికంగా గర్భిణులు జాగ్రత్తలను పాటించకుండా ప్రాణాలు కోల్పోతున్నారు.

*(డాక్టర్ అమరేంద్రజేనా,ఒడిశా)*

## డాక్టర్ సలహాలు తీసుకోవాలి..



గర్భిణులు వైద్యుల సలహాలు తీసుకొని తగిన మందులు వాడాలి. కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు, శిక్షణ పొందుతున్న డాక్టర్లకు ఇలాంటి సదస్సులు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి. సాంకేతిక నైపుణ్యాన్ని వాడుకునే విధానాన్ని ప్రఖ్యాత డాక్టర్లు, నిపుణుల ద్వారా తెలుసుకోవచ్చు.

*(డాక్టర్ మిలింద్, షోలాపూర్)*

| Name of Media: | Praja Shakthi | Language: | Telugu |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 02 |

# 20 లక్షల మంది వైద్యులు అవసరం : చిరంజీవి

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో



సదస్సు ప్రారంభిస్తున్న చిరంజీవి, చిత్రంలో షట్లర్ పివి సింధూ

వచ్చే దశాబ్దంలో దేశంలో 20 లక్షల పడకలు, 20.4 లక్షల మంది వైద్యుల అవసరం ఉందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ కె.చిరంజీవి తెలిపారు. అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీలో ఇటీవల వచ్చిన అత్యాధునిక మార్పులకు సంబంధించి చర్చించే అంతర్జాతీయ సదస్సును ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సదస్సును ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్ అండ్ గైనకాలజీ (ఫొగ్సి), ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ గైనకాలజీ అండ్ అబ్‌స్టెట్రిక్స్ (ఫిగొ) నిర్వహిస్తున్నాయి. సగం గ్రామీణ భారత దేశం మెరుగైన వైద్యానికి దూరంగా ఉందన్నారు. భారత ఆరోగ్య రంగం చాలా సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. దేశంలో ఏడాదికి 56 వేల మాతృత్వ మరణాలు, 17.20 లక్షల శిశు మరణాలు సంభవిస్తున్నాయని చెప్పారు. ఫొగ్సి దక్షిణ భారత ఉపాధ్యక్షురాలు, సదస్స నిర్వాహకులు డాక్టర్ ఎస్.శాంతకుమారి మాట్లాడుతూ 'సెవ్ గర్ల్ చైల్డ్' (అమ్మాయిని కాపాడటం) అనేది తమ సదస్సు నినాదమని, మన దేశంలోనే అత్యధిక ప్రసవాలు జరుగుతున్నాయని, ఇది ఒకరకమైన భారమని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ హిమాన్షు భూషణ్ తెలిపారు. దేశంలో గైనకాలజిస్టుల కొరత ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫొగ్సి అధ్యక్షులు డాక్టర్ హేమా దివాకర్, షట్లర్ పివి సింధూ తదితరులు పాల్గొన్నారు.

| Name of Media: | Praja Shakthi | Language: | Telugu |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 04 |




# మాతృత్వ ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయాలి

## కేంద్ర పర్యాటక శాఖమంత్రి చిరంజీవి

**ప్రజాశక్తి - గచ్చిబౌలి**

మాతృత్వ ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయాలని కేంద్ర పర్యాటక శాఖమంత్రి చిరంజీవి అన్నారు. మెటర్నరీ ఆత్మహత్యలు తగ్గించేందుకు ఫిగోతో ఫోగ్సి కుదుర్చుకున్న భాగస్వామ్యం సందర్భంగా అంతర్జాతీయ వైద్య నిపుణులు, జాతీక నిపుణులతో రెండోరోజు సమావేశాన్ని మాదాపూర్‌లోని హెచ్ఐసిసిలో శపివానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి మాట్లాడారు. భారతదేశంలో ప్రతిఏడాది 17 లక్షలమంది శిశు వులు మరణిస్తున్నారని, ప్రసవ సమయంలో 53 వేల తల్లులు మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిశువుల మరణాన్ని నిరోధించేందుకు ఎన్నో నూతన పెనుమార్పులు తీసుకురావాల న్నారు. ఇందుకు ముఖ్యమైన క్రైషెష్ సమస్యల పరిమితి, పరిశోధనలు, సమన్వయ స్ఫూర్తితో నివారణ చర్యలు, ప్రాథమిక దశలోనే నిర్ధారించి సంక్షోభ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మానవ జీవనాన్ని మొట్టమొదట గుర్తించేది స్త్రీ వైద్య నిపుణులేనన్నారు. కానీ నేడు దేశంలో స్త్రీ వైద్య నిపుణుల కొరత ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని మెడికల్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశానికి విచ్చేసిన అంతర్జాతీయ, జాతీయ వైద్య నిపుణులు హైదరాబాద్‌లోని చారిత్రక కట్టడాలను తిలకించాలన్నారు. అనంతరం ఫోగ్సి అధ్యక్షుడు డాక్టర్ హేమదివాకర్ మాట్లాడుతూ మానవ జాతికి జన్మనిచ్చే మాతృమూర్తి మరణాలను నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిగో అధ్యక్షులు డాక్టర్ సిఐఎస్ పురందర్, ఫోగ్సి ఉపాధ్యక్షులు సమావేశాల నిర్వహణ కార్యదర్శి డాక్టర్ విఎస్ శాంతకుమారి, జాతీయ, అంతర్జాతీయ వైద్య నిపుణులు పాల్గొన్నారు.

| Name of Media: | Visalandhra | Language: | Telugu |
|---|---|---|---|
| Date : | 15.09.13 | Page: | 07 |

# ప్రసూతి మరణాల నివారణపై అవగాహన పెంచాలి

## అంతర్జాతీయ అవగాహన సదస్సు ప్రారంభ సభలో కేంద్రమంత్రి చిరంజీవి



హైదరాబాద్ (వి.వి): ప్రసూతి మరణాల నివారణ, ఆడపిల్లల సంరక్షణపై ప్రజల్లో మరింత అవగాహనను పెంచాల్సిన అవసరముందని కేంద్రపర్యాటక శాఖమంత్రి డాక్టర్ కె.చిరంజీవి అన్నారు. సరైన అవగాహన లేకపోవడంవల్ల వేల సంఖ్యలో ఒకవైపు తల్లులు, మరోవైపు పిల్లలు మృత్యువాతపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే దశాబ్ది కాలంలో వైద్యరంగంలో 24లక్షల వైద్యులు, 20లక్షల పడకల అవసరముందని ఆయన చెప్పారు. ఈ విషయాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రసూతిమరణాల నివారణ, ఆడపిల్లల సంరక్షణపై ప్రభుత్వం పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నదన్నారు. 'ప్రసూతి మరణాలకు దారితీస్తున్న పరిస్థితులు- అబ్‌స్టెట్రిక్స్-గైనకాలజీ విభాగంలో ఇటీవల వచ్చిన నూతన పోకడలు' అంశంపై ఫెడరేషన్ ఆఫ్ అబ్‌స్టెట్రిక్ గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా (ఫోగ్సి), ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ గైనకాలజి అబ్‌స్టెట్రిక్స్(ఫిగో) సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయసదస్సు హైదరాబాద్‌లో ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఈసదస్సును కేంద్ర మంత్రి చిరంజీవి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ భారతంలోని సగం మందికి వైద్య సేవలు ఇంకా పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదన్నారు. తగిన వైద్యసదుపాయాలు, పారామెడికల్ సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, సరైన వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల, అవగాహనరాహిత్యం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా 17లక్షల మంది పిల్లలమరణాలు సంభవిస్తుండగా, వారిలో 56వేలమంది భారత్‌లోనే మరణిస్తున్నారని ఆయన చెప్పారు. అభివృద్ధి చెందిన దేశాలలో ప్రతి వెయ్యిమందికి ముగ్గురు చొప్పున వైద్యులుండగా భారత్‌లో ఒకరి కంటే తక్కువగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. భారత వైద్యరంగం ముందు ఎన్నో సవాళ్ళు ఉన్నాయనీ, అదే స్థాయిలో అభివృద్ధి కావడానికి అవకాశాలు కూడా ఉన్నాయన్నారు. గర్భిణిలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, సమస్యలను ముందుగానే గుర్తించడం, అవసరమైన వైద్యాన్ని అందించడం ద్వారా ప్రసూతి మరణాలను అరికట్టవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులన్నింటినీ పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం జాతీయ గ్రామీణ హెల్త్ మిషన్‌తో పాటు వైద్యరంగంలో వివిధ కార్యక్రమాలను చేపడుతున్నదనీ, అందులోభాగంగా కనీస వైద్యసదుపాయాలను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఫోగ్సి అధ్యక్షులు హేమ దివాకర్, సెక్రటరీ జనరల్ నోజర్ షెరియార్, ఫోగ్సి ఉపాధ్యక్షురాలు, సమావేశాల నిర్వాహణ కార్యదర్శి డాక్టర్ ఎన్.శాంత కుమారి, ఫిగో అద్యక్షులు డాక్టర్ సి.ఎన్.పురందరే ప్రభృతులు తమ సందేశాలిచ్చారు. మహిళలపట్ల వివక్షతను, సామాజిక రుగ్మతలను నిర్మూలించి గర్భిణీలకు తగిన పోషకాహార వైద్య సదుపాయాలను కల్పించాల్సిన అవసరముందని అన్నారు. కేవలం ఆడపిల్లల సంరక్షణకే కాకుండా సమాజంలో ప్రమాదకర స్థాయిలో క్షీణించిపోతున్న స్త్రీ, పురుష నిష్పత్తి సమతుల్యతను కాపాడేందుకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఇదిలాఉండగా అధిక జనాభా కలిగిన భారత్‌లో గర్భిణీలకు సాధారణ స్థాయి అవగాహన కూడా ఉండటం లేదని సదస్సులో నిపుణులు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఫిగో, ఫోగ్సి వంటి సంస్థలు ఈ సమస్యను రూపుమాపేందుకు కృషి చేస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు డాక్టర్ మనీషా మల్హోత్ర, డాక్టర్ అర్విండ్ మాథూర్ పేర్కొన్నారు. కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ హిమాన్షు భూషణ్ మాట్లాడుతూ దేశంలో ప్రసూతి మరణాలను తగ్గించేందుకు, ఆడపిల్లలను సంరక్షించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నదని, అందులో భాగంగా ప్రసూతి, పిల్లలకు అవసరమైన కనీస వైద్య సదుపాయాలు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో ఏర్పాటుచేయడంలో ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకోసం అవసరమైన నిధులను కేంద్రమే భరి స్తుందని వివిధ రాష్ట్రాలకు సూచించినట్లు తెలిపారు.